
హిమబిందు

# సినిమాకి



"మాష్టారూ!" వేపచెట్టుక్రింద వాలుకుర్చీలో కూర్చుని శూన్యంలోకిచూస్తూ ఆలోచిస్తున్న రామనాధం మాష్టారు మెల్లగా తలతిప్పి చూశారు. మెల్లగాలేచి వరండాలోకివెళ్ళి వాల్చివున్న కుర్చీమడిచి తేబోతుంటే ప్రసాద్ పరుగున ఎదురెళ్ళి అందుకున్నాడు

"మీరు నాకు కుర్చీవేయాలా మాష్టారూ! మీ ఎదురుగా నేను కూర్చుంటాననే అనుకుంటున్నారా?"

"పిచ్చివాడా! ఈ రోజుల్లో ఎవరోయ్ నీలాగా వుండేది? ఇంకాటైమ్ అవలేదా"

"ఇంకో అరగంట టైమ్‌వుంది మాష్టారూ! కాస్సేపు మీతో మాట్లాడి" అంటూ అక్కడవున్న పెద్దనునుపురాయిమీద దృష్టి పరుచుకుని కూర్చున్నాడు ప్రసాద్.

"నీ బ్యాంక్ విషయాలు ఏమైనా చెప్పవోయ్" అన్నారు పడక్కుర్చీలో వాలుతూ.

"ఏమున్నాయ్ మాష్టారూ.... మీకు...."

"ఆయనగారు టింగురంగా అని కాలుమీద కాలు వేసుకుని కూర్చున్నారు. అన్నంవేళకు లోపలికి వస్తారు. ఇంత ముద్ద కడుపులో వేసుకునివెళ్తారు. నాకు వచ్చింది చావు. ఈ గేదెలు పెట్టుకుని పాలు అమ్మి యింత కుటుంబం పోషించాలి. పెద్దోడు ఉద్యోగం రాగానె పెళ్ళాన్ని చంకనెట్టుకుని వెళ్ళాడు, రెండోవాడికిఉద్యోగంలేదు. వాడిని వాడిభార్యను సాదాలిగా. ఇంటి చాకిరీ.... ఛస్తున్నాననుకో"

ఇంట్లో నుండి మాష్టారుగారి భార్య గొంతు ఖంగున వినొస్తోంది.

ప్రసాద్ మాష్టారుగారి ముఖంలోకి చూశాడు."

"ప్రసాద్ ఏ మనిషి అయినా సంపాదిస్తున్నప్పుడే చనిపోవాలయ్యా"

"మాష్టారూ"

"నా పరిస్థితి ఏమిటి చెప్పు"

రామనాధం మాష్టారు గవర్నమెంట్ సర్వెంట్ గారు.... ప్రైవేట్‌గా స్కూలు నడిపేవారు. రెండు సంవత్సరాలయింది మానేసి. వంట్లో సత్తువలేదు ఏంచేయగలరు?

ఇంట్లో ఆవిడదాని పెత్తనం. పైగా యిల్లుగడుపుతుంది కష్టపడి. ఏం అనగలరు?

"ఉన్న బాధలుగాక సుధాకరానికి అనవసరంగా పెళ్ళిచేశారు."

"అంతాదాని పెత్తనం" పదిహేనువేలు కట్నంగ వస్తుంది. చేద్దాం అని ఒకటేగొడవ. నాకు తెలియకుండానే మాట యిచ్చింది. ఏమిటో అయిపోయింది. ఇప్పుడు ఆ పిల్ల ఏం సుఖపడుతుంది? పొగలా పెట్టి పూలు తేలేని భర్త సరదాగా ఒక సినిమా చూపించలేని భర్త. ఇదే కట్నం యింకెవరికైనా యిస్తేయింతకంటే మంచి సంబంధం దొరికేది ఆ పిల్లకు. నాకు ఆ పిల్లగురించే ఆలోచన" బాధగా అన్నారు.

"పోనీలేండి మాష్టారు. జరిగిన వాటి గురించి ఎంతకని ఆలోచిస్తారు?"

"ఓయ్ నువ్వానోయ్ ప్రసాద్. ఎవరో అనుకున్నాను. ఒక నలభై రూపాయలుంటే యివ్వు. మళ్ళీ ఫస్టుకు యిస్తాను. ఫస్టుకు నా గేదె పాల పైసలువస్తాయి."

ఇంకా ఏమేమో చెప్పబోతున్న ఆమె చేతిలో నలభై రూపాయలుంచాడు ప్రసాద్.

"మళ్ళీ త్వరగానే యిస్తాలేవోయ్."

"ఇప్పుడెందుకు రాజ్యం నలభై."

"మీకెందుకు? మీకు సంబధించింది గాదు లెండి" విసురుగావెళ్ళిపోయిందావిడ. తలదించుకున్నారు మాష్టారు.

"ఏమిటి మాష్టారూ! ప్రసాదానికి బాధపడతారా. ఆవిడగారికి చనువుంది అడిగారు యిచ్చాను."

"నీ దగ్గరేగాదు ప్రసాద్.... చాలామంది దగ్గరవుంది ఆమెకు చనువు"

"మాష్టారూ"

"నా అభిమాన శిష్యుడివి. అందుకే నీతో చెప్పగలుగుతున్నాను ప్రసాద్. ఆమె ప్రవర్తన నన్ను చాలా బాధిస్తుంది" కొన్ని రోజులనుండి మదనపడుతున్న విషయాన్ని పైకి అన్నారు ఆపుకోలేక

"ఆవిడగారు ఎందుకు అర్థంచేసుకోవటం లేదు? బాధపడుతున్న మిమ్మల్ని ఓదార్చాలి మన కుటుంబ విషయాలు నలుగురికీ ఎందుకండీ చెప్పటం. మీరే ఆమెగారికి అలుసు యిస్తే

**కళ్ళు చెమర్చాయి ప్రసాద్‌కు ఒకప్పుడు ఎలాఖర్చు పెట్టేవారు? ఏమండీ సినిమాకు వెళుతున్నాను అని అడగగానే పదినోటు యిచ్చి. మరేం అడిగేవారుగాదు తనకెన్నిసార్లు సహాయం చేశారో ఉద్యోగం రాగానే మొదటి నెల జీతంతోనే యిద్దరికీ బట్టలు. మాష్టారుగార్కి గడియారం**

న్నారు. సారీ మాస్టారూ .... ఎక్కువగా మాట్లాడుతున్నానేమో...." మాస్టారుగారి చేతులు పట్టుకున్నాడు ప్రసాద్. ఆ చేతులపై ఆప్యాయంగా నిమిరారు మాస్టారు.

"సెక్సువల్‌గా సంతృప్తి పరచని మగవాని పై ఆడదానికి తేలిక భావం. సంపాదనలేని వానిపై కూడా తేలికభావం. ఈ రెండూ నాకున్నాయి. మరి నన్ను ఎలా గౌరవిస్తుంది, ఎలా అభిమానిస్తుంది?"

"మాస్టారూ...." చలించిపోయాడు ప్రసాద్. మౌనంగా వుండిపోయారు మాస్టారు.

"మానసిక తృప్తికంటే ఈ ఆనందం ముఖ్యమా...."

"వారివారి ఆలోచనా విధానంపై వుంటుంది దీనికి సమాధానం. ఆమెలో ఆ కోరిక ఎక్కువ. అందులో నాకన్నా పదిపన్నెండేళ్లు చిన్నది. అందమైనది ఆందం చెక్కు చెదరలేదు. అదిగో వస్తున్నాడు చూడు. అతనే అతను...."

"ఏమిటీ మాస్టారూ?" అన్నాడు అర్థంగాక.

"ఇంకా అర్థంగాలేదయ్యా! ఇదివరకు నేను లేనప్పుడు వచ్చేవాడు. ఇప్పుడు నేను వుండగానే. నేను వాళ్ళదృష్టిలో రాయిని, నాతో మాట పలుకువుండదు"—

"మామయ్యగారూ...." పిలిచింది కోడలు సరస్వతి.

"ఏమిటమ్మా టీ తెచ్చావా? ఇంకో గ్లాసు తే ప్రసాదుకు సగం యిస్తాను"

"నాకు వద్దు మాస్టారూ! ఇప్పుడే భోంచేసివస్తున్నాను"

"నువ్వుకూడా నన్ను బాధపెట్టకోయ్. నా మాటకు ఎప్పుడూ ఎదురు చెప్పకు నేను బ్రతికి వున్నన్నాళ్ళూ"

"ఛ ఆదేంమాట మాస్టారూ" సరస్వతి గ్లాసుతెచ్చి యిచ్చి వెళ్ళిపోయింది. సగం టీ వంపి గ్లాసు ప్రసాద్‌కు యిచ్చారు

"సరస్వతి...." అంటూ ఆగాడు ప్రసాద్



టీ గుటకవేసి.

"ఊఁ ఐదోనెల. పెళ్ళిళ్ళుగావటం కష్టం గాని వీటికేముంది ?" టీ త్రాగి గ్లాసు క్రింద పెట్టాడు ప్రసాద్. మాష్టారు ఫ్యామిలీగురించి ఆలోచిస్తుండిపోయాడు.

"నన్ను ఆలోచించవద్దని నువ్వు ఆలోచిస్తావేమయ్యా" ఇది సాల్వ్‌లేని ప్రాబ్లం. పోయిననాడు సాల్వ్‌కావాల్సిందే...."

"మాష్టారూ నాదో కోరిక"

"ఏమిటి ?"

"తీరుస్తారా ?"

"అడగవయ్యా ! మనీకి సంబధించింది మాత్రం అడగకు నా దగ్గర బీడీలకే పైసలు వుండవు"

కిళ్ళు చమర్చాయి ప్రసాద్‌కు. ఒకప్పుడు ఎలా ఖర్చుపెట్టేవారు. ఏమండీ సినిమాకు వెళ్తున్నాను అని అడగగానే పదినోటు యిచ్చి మరేం అడిగేవారుగాదు. తనకెన్నిసారు సహాయం చేశారో. ఉద్యోగం రాగానే మొదటి నెల జీతంతోనే యిద్దరికి బట్టలు. మాష్టారుగార్కి గడియారం తెచ్చాడు. అవసరానికి ఆ గడియారంకూడా అమ్మినట్లు మాష్టారు చెప్పారు. ఇప్పుడు మాష్టారుగారి మెదడు పనిచేయుటం మానేసింది. దేన్నీ పట్టించుకోవటంలేదు.

"అడగవోయ్"

"మీరు నా దగ్గరికి వచ్చేయండి మాస్టారూ, నాతోపాటు వుందురుగాని" అదేదో పెద్ద జోక్ అయినట్లు పకపక నవ్వారు మాష్టారు".

"మాష్టారూ" చిన్న బుచ్చుకున్నాడు ప్రసాద్.

"ఏమిటయ్యా ఈ పిచ్చి" ఫ్యామిలీని వదిలి"

"ఏమిటండీ ఫ్యామిలీ. మీ గురించి కట్టుకున భార్యే పట్టించుకోనప్పుడు యింకెందుకండీ ఈ దాగుడుమూతలు. ఇంకా మీరు కృశించి పోవటంతప్ప ఏంలేదు. మీరు ఎంత వీక్ అయిపోతే ఆవిడగార్కి అంతలాభం, ఇవన్ని మీకుతెల్సు. ఒక్క నిముషం" అంటూ చకచక నడిచి తలుపుతోసి లోపలికి అడుగు పెట్టాడు. మాష్టారిగారి భార్య అర్ధనగ్నంగా అతని చేతులమధ్య కన్పించింది.


# అమృతాంజన

## తలనొప్పులకు, జలుబులకు, నొప్పులకు ఇంటింటా ఉండవలసిన దివ్య ఔషధము



తలనొప్పులకు, జలుబులకు, నొప్పులకు ఉపశమనం కలిగించే అమృతాంజన్‌ను బాధగా ఉన్న చోట కొద్దిగా రాసి రుద్దండి. దానిలో చేరి ఉన్న పది శ్రేష్టమైన ఔషధాలు నిమిషాల మీద గుణం కలిగిస్తాయని మీరు తెలుసుకొంటారు. ఆదాచేసే పెద్ద సీసాలలోను, చిన్న సీసాలలోను తక్కువ వెలకు ఇమిడికగా చిన్న డబ్బాలలోను లభిస్తుంది.

అమృతాంజన్.
80 సంవత్సరాలకు పైబడిన నమ్మకమైన దివ్య ఔషధము.




అమృతాంజన్ లిమిటెడ్

AM-1912 TEL



## అవసరం

రంగారావుకి జబ్బుచేసింది. ఓ ప్రయివేట్ నర్సింగ్‌హోమ్‌లో చేరాడు. అయిదు నిమిషాలకోవ్యక్తి రంగారావు గదిలోకివచ్చి తొంగిచూసి వెళుతున్నాడు.

"ఆహా!.... ఈ నర్సింగ్‌హోమ్‌లో పేషెంట్లని ఎంత శ్రద్ధగాచూస్తారు!" ఆశ్చర్యపోయాడు రంగారావు.

చివరికోరోజు ఒకడ్ని పిలిచి అడిగాడు. "అలాచూసి వెళ్ళిపోతున్నారెందుకు?" అని

"మేం శవవాహకులం. మా అవసరం మీకు ఏ క్షణంలోనైనా రావచ్చని" చెప్పాడతను.

—బిప్యారెడ్డి (కరీంనగర్)

ప్రసాద్ కళ్ళు ఎర్రబడ్డాయి వంటి మీదికి పూనకం వచ్చినట్లయింది. రాజ్యలక్ష్మి లేచి నిలబడింది.

"మాష్టారు గారిని నేను తీసికెళ్తున్నాను. ఆయన జీవితాంతం నాతోనే వుంటారు"

"వీల్లేదు" కోపంగా అరిచింది రాజ్యలక్ష్మి.

"ఏం ఎందుకు వీల్లేదు.... కట్టుకున్న భర్త సంపాదించటం లేదనే చిన్నచూపుతో ఆయన్ని ఎంతో గాయపర్చారు. ఇన్నాళ్ళు ఆయన సంపాదనతోగాదా మీరుబ్రతికింది. . ఇప్పుడుశక్తిలేని సమయంలో వారికి అండగా నిల్చిఓదారుస్తారా? ఇలా ప్రవర్తిస్తారా? వారు మీకు ఎందుకూ పనికిరారు. సంపాదించి పదులకుపదులు యివ్వలేరు. శరీరకంగా సంతృప్తిపరచలేరు. మీకు ఎంతో మంది వున్నారు ఎవరైనా మిమ్మల్ని ఆదుకుంటారు.మీ కష్టాలు తీరుస్తారు. మాష్టారు గార్కి ఎవరూలేరు అని మీరనుకున్నా నేనున్నానండీ. నేను బ్రతికేవున్నాను.

ఆయన మీకు భారమైనా నాకు భారంగాదు. నేను పూజించుకుంటాను, కన్న తండ్రి లా చూసుకుంటాను. ఇక మీయిష్టం. మీకు ఏకంగా మాష్టారుగారు అడ్డురారు." విసురుగా వెనక్కు తిరిగి అక్కడే నిల్చున్న మాష్టారుని చూసి తెల్లబోయాడు ప్రసాద్.

"మాష్టారూ!"

"ప్రసాద్!" ప్రసాద్ చేతుల్లో వాలి మౌనంగా విలపించారు మాష్టారు. "నాకు విముక్తి ప్రసాదిస్తున్నావనుకుంటున్నావా? మరి సరస్వతికి."

"మాష్టారూ"

"పాపం ఆ పిల్ల...."

"అది ఆమెను కట్టుకున్నవాడు చేయాల్సిన పని. మెల్లగా సధాకరానితో మాట్లాడి"

"లాభంలేదు ప్రసాద్. వాడివి తల్లిబిడ్డలు. నువ్వు.... నువ్వు.....సరస్వతిని....." ఆగారు.

"మాష్టారూ!"

"ఇప్పటికే అర్థమయిన తిరుగుడు తిరుగుతున్నాడు. విసిగివిసిగి ఆ పిల్ల ఎలా తయారవుతుందో, లేక ప్రాణాలు తీసుకుంటుందో...."

"ఆమె గురించి మీకు బాధ, మీ గురించి నా ఆలోచన. నాకు పెళ్ళిగాకున్నా ఆమెను చేసుకునేవాణ్ణి. కానీ నాకు పెళ్ళయిపోయింది. నేనేం చేయగలను మాష్టారూ! మీకిష్టమయితే విడాకులిప్పించి, ఆమెను ఏదైనా కాన్వెంట్‌లో చేర్పిస్తాను. తర్వాత ఆలోచిద్దాం"

"నువ్వు నాలుగుసార్లు వచ్చినా పెళ్ళి అయిందా అని అడిగితే, అయిందంటే, నా సరస్వతి బ్రతుకు....అని ఆలోచనతో ఆగిపోయాను. సంతోషం ప్రసాద్! మీ దరూ కలకాలం 'సుఖంగా వుండండి" అంటున్న మాష్టారిగారి కళ్ళనుండి చిటపట చినుకుల్లా కన్నీళ్ళు రాలిపడ్డాయి.

"బాధపడకండి మాష్టారూ! త్వరలో అన్నీ సర్దుకుంటాయి. ఈ రోజుల్లో వేరే ఇంటినుండి వచ్చిన ఆడపిల్లను ఎవరు మాష్టారూ యింత ప్రేమగా చూసుకునేది. పదండి మాష్టారూ!" మాష్టారి భుజాలచుట్టూ చేయివేసి నడిపించుకుపోయాడు ప్రసాద్.

గేటువగ్గరికి వెళ్ళి, ప్రసాద్ చేయి తీసివేసి వేపచెట్టు దగ్గర నిలుచున్న సరస్వతి దగ్గరికి వచ్చి, "అమ్మా! నిన్ను వదిలి వెళ్ళటంలేను త్వరలో మీకు గూడా విముక్తి కల్పిస్తాడు ప్రసాద్. ఈ నాలుగు రోజులు జాగ్రత్తగా వుండు" అని చెప్పి, నూతనోత్సాహంతో ప్రసాద్‌ను కలిశారు మాష్టారు. సరస్వతి కొత్త జీవితాన్ని తలపోస్తూ చెట్టుదగ్గరే నిలబడింది.

*


# ఇది మీకు చాలాఉపయోగం

మీ నిత్యవ్యవహారాలకు "వ్యవహారదర్శిని" అనే తెలుగుపుస్తకం చాలా ఉపయోగం. అందులో ఏదైనా ఆస్తి కొనేటపుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, ఏదైనా ఉత్పత్తి, వ్యాపారం చేయాలంటే, దేనికెవరివద్ద ఎలా వ్రాసెన్నుకొనసుకోవాలి, వివిధజాతుల వివాహ, విడాకులనిబంధనలు, స్త్రీపురుషుల ఆస్తిహక్కులు, ఎవరితోనైనా ప్రమాదం రాబోతే పోలీసుసంరక్షణకు ఎవరికెలా వ్రాయాలి. ప్రభుత్వ ఉచితఇండ్లస్థలాలు పొందటానికి ఎవరికెలాదరఖాస్తు వ్రాసిపంపుకోవాలి, నోట్లు, దస్తావేజులు, ఒప్పందాలు, పత్రాలు, పిటీషన్లు, ఫిర్యాదులు, ఉత్తరాలు ఎలా వ్రాయాలి వాటివివిధ నమూనాలు, అనేక చట్టాలవివరాలు ఇలాంటివెన్నో మీకు ఉపయోగపడేలా, తెలిసేలా వ్రాయబడ్డాయి. 300పేజీలపుస్తకం. ధర రూ. 12. పోష్టుఖర్చులదనం. దేశసేవప్రచురణలు, 2. ఇందిరానగరు, వెంగళరావు నగరువద్ద, హైదరాబాదు-500890 కు ఉత్తరంవ్రాసి మీఉపయోగానికోపుస్తకం వి.పి. పోష్టుద్వారా పొందండి